17 వ

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,2 మే 2024 1




## పొమ్మనలేక పొగ పెట్టారు

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీలో వారు సీనియర్లు. భార్య రెండుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా పని చేశారు. భర్త ఉమ్మడి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. వారిని పొమ్మన లేక పొగబెట్టింది పార్టీ.

కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబును 2019 ఎన్నికలు జరిగిన రెండేళ్లకే ఇన్చార్జి పదవి నుంచి తొలగించారు. అప్పటినుంచి ఎవరిని ఇన్చార్జిగా నియమించలేదు. ఇదిలా ఉంటే ఈ ఎన్నికలలో వారికి టికెట్ ఇవ్వకుండా జనసేనకు కూటమిలో టికెట్ కేటాయించారు. దీంతో పిల్లి సత్తిబాబు దంపతుల అనుచరులు జెండాలు తగలబెట్టారు. కొందరు పెట్రోల్ పోసుకున్నారు. పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. చంద్రబాబు ఫ్లెక్సీలు, ఫోటోలు, జెండాలు తగలబెట్టారు. వైసీపీ నాయకులు వీరికి టచ్‌లోకి వెళ్లారు. చంద్రబాబు ఫోన్ చేశారు. బుజ్జగించారు. కోఆర్డినేటర్ పదవి ఇచ్చారు. అయితే పిల్లి సత్తిబాబు దంపతులు నియోజవర్గంలో ఉంటే తనకి ఇబ్బంది అవుతుందని కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వారిని ఏమీ చేయలేని పరిస్థితుల్లో పార్టీ కొత్త ఎత్తుగడ వేసింది. అనంతలక్ష్మిని కాకినాడ సిటీ, తుని, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గంలకు పరిశీలకులుగా నియమించింది. వారు రూరల్‌లో ఉండకుండా చేసేందుకే పార్టీ ఇలాంటి నిర్ణయం తీసుకుందని అనుచరులు ఆరోపిస్తున్నారు.

# సంక్షేమమే శ్రీరామరక్ష





కొత్తపేటపై జగ్గిరెడ్డిది చెరగని ముద్ర.. నాల్గవ సారి హ్యాట్రిక్ దిశగా జగ్గిరెడ్డి

అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండే నేత..

ప్రజాసేవకే అత్యంత ప్రాధాన్యత

స్థానికుడిగా అన్ని వర్గాలతో ఉన్న పరిచయాలే సోపానాలు

కొత్తపేట అసెంబ్లీ ప్రజల ఆశీర్వాచనాలు జగనన్న జగ్గిరెడ్డిలకే

అడుగడుగునా జన నీరాజనం.. మంగళ హారతులతో మహిళలు

మేళతాళాలు గజ పూల మాలలతో అపూర్వస్వాగతం పలుకుతున్న ప్రజలు

ప్రచారంలో దూసుకుపోతున్న జగ్గిరెడ్డి



కొత్తపేట మాజీ ఎమ్మెల్యే , ఆశేష జన హృదయ నేత దివంగత చిర్ల సోమ సుందర్ రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన చిర్ల జగ్గిరెడ్డి మూడు సార్లు శాసనసభ్యునిగా కొత్తపేట రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తున్నారు. 2014,2019 సార్వత్రిక ఎన్నికల్లో వరుస విజయాలతో నేడు 2024 ఎన్నికల్లో మరోసారి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచి హెట్రిక్ దిశగా విజయఢంకా మోగించేందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారు...

ఉమ్మడి గోదావరి జిల్లాల
సూర్య బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కొత్తపేట నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో నిలిచిన చిర్ల జగ్గిరెడ్డికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. పలుగ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డికి మహిళా మణులు మంగళహారతులతో, అభిమానులు నాయకులు కార్యకర్తలు గజపూలమాలలతోఘన స్వాగతం పలుకుతూ జననీరాజనం పలుకుతున్నారు. ఆయా గ్రామాల్లో వివిధ వర్గాల వారికి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ డైరెక్ట్ బ్యాంకు ట్రాన్స్ఫర్ ద్వారా చేకూర్చిన లబ్ధిని, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ జగ్గిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో చేపట్టినఅభివృద్ధి పనులు వివరిస్తు లబ్ధిదారులకు అందించిన ఇండ్ల స్థలాలు, డ్వాక్రా మహిళలకు అందించిన అసరా, బ్యాంకు రుణాలు,

- తరువాయి 2లో..



## వైసీపీకి పూర్తి మద్దతు నివ్వాలి


– ఆర్య వైశ్యులను కోరిన సునీల్, దొరబాబులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యలేని సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలకు అందించిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పూర్తి మద్దతును ఇచ్చి పెద్దాపురం ఎమ్మెల్యే, కాకినాడ ఎంపీ సీట్లను గెలిపించాలని వైసీపీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలామలశెట్టి సునీల్, పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబులు కోరారు. స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాలులో సామర్లకోట పట్టణ పరిధిలోని ఆర్య వైశ్య సంఘాల నాయకులతో బుధవారం వారు సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తమనేత జగన్ చేసిన హామీల పట్ల ప్రతిపక్షలు ఎన్నో విమర్శలు చేశాయన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సర కాలంలోనే కరోనా మహమ్మారి వచ్చి మూడేళ్ల పాటు ఇబ్బంది పెట్టగా సొంతవారు సయితం దగ్గరకు వెళ్లలేని రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి లక్షలాది ప్రాణాలను కాపాడిన ఘనత జగన్ ది అన్నారు. ఇప్పటి వరకూ ఆయన అందించిన సంక్షేమ పథకాలను జ్ఞాపకం చేసుకోవాలని, అవి ఇకపైనా కొనసాగాలంటే మరలా వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రావాలని వారు సూచించారు. దానికి పెద్దాపురం ఎమ్మెల్యే గా స్థానికుడైనా దొరబాబును, కాకినాడ ఎంపీగా సునీల్ అనే తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘాల నాయకులు దొరబాబు, సునీల్ లను పూల మాలలతో ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్ చాంబార్ మాజీ అధ్యక్షులు డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర, రాష్ట్ర వైసీపీ నాయకులు ఆవాలలక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఊబా జాన్ మోజెష్, నెక్కంటి సాయి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మద్దాల శ్రీను, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పాగా సురేష్ కుమార్, కౌన్సిలర్స్ సేపేని సురేష్, నేతల హరిబాబు, గుబ్బల సత్యనారాయణ, యార్లగడ్డ జగదీష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మన్యం చందర్రావు, వైసిపి నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, రెడ్నం దొరబాబు, మేక శ్రీనివాస్, చిట్టిమాని శ్రీనివాస్, పుట్టా సూరిబాబు, ఆర్యవైశ్య సంఘ నాయకులు కటకం రాంబాబు, బాబు, నేతి వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిలో చేరాలి

– పెద్దాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీలో చేరాలని పెద్దాపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు బుధవారం సామర్లకోట పట్టణ పరిధి 14 వ వార్డు కు చెందిన సుమారు 30 మంది బుధవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పెద్దాపురం శాసన సభ్యులు,కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప కండువా కప్పి సాదరంగాపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ద్వారా ప్రజాకర్షణ పథకాలు అమలు బాధ్యత చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ తీసుకుంటున్నారు అన్నారు. తెలుగుదేశం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటుగా మేనిఫెస్టోలో ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా అనేక ప్రజాకర్ష పథకాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ తెలుగు దేశం జనసేన బీజెపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కూటమి మేనిఫెస్టో పేద ప్రజలకు వరం

– తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, యనమల దివ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

– జనసేన పార్లమెంట్ కమిటీ సభ్యులు దేవు మధు వీరేష్





**తుని,మేజర్‌న్యూస్ :** జనసేన టిడిపి బిజెపి కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో పేద ప్రజలకు వరమని, ఈ మేనిఫెస్టో ద్వారా... కార్మిక, కర్షక, పీడిత, బాధిత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజలు మేలు పొందుతారని జనసేన పార్లమెంటు కమిటీ సభ్యులు, తుని ఇంచార్జ్ దేవు మధు వీరేష్ అన్నారు. కాకినాడ పార్లమెంటు పరిధిలోని బెండపూడి, హంసవరం, తమ్మయ్యపేటలో ఇంటింటికి జనసేన విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని, యువకుడు అణువణుడైన తంగేళ్ల ఉదయ్ శ్రీనివాసును కాకినాడ పార్లమెంటు సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కాకినాడ జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు మేనిఫెస్టోలో అంశాలను బిజెపి జనసేన టిడిపి కూటమి పొందుపరిచారని ప్రజలకు వివరించారు. ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే ఉందని ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు గ్లాస్ గుర్తుపైన, తుని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్య కు సైకిల్ గుత్తి పైన వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# గన్నవరంలో 'గిడ్డి' హవా..!

– పి.గన్నవరంలో దూసుకుపోతున్న జనసేన ప్రచారం..

– బ్రహ్మరథం పడుతోన్న ప్రజానీకం..

**అమలాపురం, ప్రత్యేక ప్రతినిధి :** పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు...అడుగడుగునా ప్రజలు హారతులు పట్టి బ్రహ్మరథం పడుతున్నారు..దీంతో జనసేన క్యాడర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.. మండుటెండలోనసహితంతనప్రచారానికిఏమాత్రం విరామం ఇవ్వకుండావీధుల్లో తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు సత్యనారాయణ..గత వారం రోజులుగా అంబాజీపేట మండలంలో తన ప్రచారాన్ని చేపట్టిన జనసేనఅభ్యర్థి గిడ్డిసత్యనారాయణకు ప్రజలనుంచి మంచి ఆదరణ లభించడంతో జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపవుతోంది..ఈక్రమంలోనేపి.గన్నవరం నియోజక వర్గంలో కూడాఅదే ఉత్సాహంతో ప్రచారం సాగుతోంది..

**సమస్యలువింటూ..హామీలుఇస్తూ..** పి.గన్నవరం నియోజక వర్గంలో ఇంతవరకు జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ చేపట్టిన ప్రచారంలో పలు ప్రాంతాల



ప్రజలు సుధీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆయన దృష్టికితీసుకువచ్చారు. ఓపిగ్గావింటున్న సత్యనారాయణ తాను గెలిచినవెంటనేతప్పకసమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. ముఖ్యంగా తమ ప్రాంతంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలనుంచివినతులు వెల్లువెత్తుతున్నాయి.. వీటితోపాటు పలు ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు గురించి జనసేన అభ్యర్థికి వినతులు వెల్లువెత్తుతున్న పరిస్థితి కనిపిస్తోంది...

**పి.గన్నవరంలో రోడ్లు దుస్థితి మారుస్తా...** తన ప్రచారంలో రోడ్లు దుస్థితి స్వయంగా చూశానని, ప్రజలు తనను



గెలిపిస్తే గెలిచిన వెంటనే పి.గన్నవరంలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు సమస్యను తక్షణం పరిష్కరిస్తానని జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ హామీ ఇస్తున్నారు.. గత వైసీపీ పాలనలో నియోజకవర్గంలోని రోడ్లు అధ్వాన్నంగా మారాయని, కనీసం వాటికి మరమ్మత్తులు కూడా చేయని పరిస్థితిఉందని,ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన వెంటనే రోడ్లుపై దృష్టిసారించి ప్రజలు పడుతున్న ఇబ్బందులనుంచి విముక్తి కలిగిస్తానని సత్యనారాయణ హామీ ఇస్తున్నారు.. దీంతో ప్రజలనుంచి కూడా ఆయనకు సానుకూల పరిస్థితి కనిపిస్తోంది.


**Format C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **GOLLAPALLI SURYA RAO, EX-M.L.A., S/o (late) APPA RAO, D.No. 7-28/1, RAVULAPALEM (V), (M), Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **45-RAZOLE (SC) Andhra Pradesh**

**I, GOLLAPALLI SURYA RAO** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S. No. | Name of the court | Case No. and dated | Status of case(s) | Section of the Acts Converned & brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Razole | Crime No 251/2020 PS Razole | Case is under investigation | **Sec 188, 269, 270, 271 r/w 34 IPC Sec 2,3,4 APEDCRA 2020** Disobedience to an order lawfully promulgated by a public servant, Negligent act likely to spread infection of disease dangerous to life. Malignant behavior which is likely to transmit life-threatening disease infection. |
| 2 | JFCM Razole | Crime No 78/2022 PS Malikipuram | Case is under investigation | **Sec.341, 143, 290 r/w 109 IPC** Unlawful assembly, wrongful restraint and public nuisance |


**(B) Details about cases of conviction for criminal offences**

| S. No. | Name of the court & date(s) of Order(s) | Description of offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/- GOLLAPALLI SURYA RAO**
**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
**45-RAZOLE**

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
2 మే 2024



## పెద్దాపురంలో ఓటర్ స్లిప్‌ల పంపిణి వేగవంతం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ మరియు ఆర్వో ఆదేశాల మేరకు మే 13న జరగనున్న ఓటింగ్ నేపధ్యంలో ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందని, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం పట్టణంలో పలు పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమంను ఆమె స్వయంగా పరిశీలించి, బిఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. అలాగే ప్రతీ ఒక్క ఓటర్‌కు ఓటర్ స్లిప్‌లు అందజేయాలని ఆమె బిఎల్‌ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓలు, ఓటర్లు, తదితరులు ఉన్నారు.

## వాడవాడలా మేడే జెండా ఆవిష్కరణలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వాడవాడలా సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండాలను బుధవారం ఆవిష్కరించారు. పెద్దాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. యాసలపు సూర్యారావు భవనంలో సినిమా సెంటర్‌లో, పాశీల వీధిలో, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద, కొత్తపేటలో, మున్సిపల్ కార్యాలయం వద్ద, రూరల్ ప్రాంతాలలో గోరింట, పులిమేరు, చంద్రమాంపల్లి, తాటిపర్తి, కాండ్రకోట, ఆనూరు, కొత్తూరు, కట్టమూరు, ఆర్.బి.పట్టణం, ఆర్.బి.కొత్తూరు గ్రామాలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎన్.సూరిబాబు, శ్రీనివాస్, జాగారపు కుమారి, కరణం అప్పారావు, భవాని, రాజమండ్రపు రామారావు, రమణ, సత్యవతి, ప్రజానాట్యమండలి కళాకారులు కృష్ణ, వీర్రాజు, రాంబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత సంఖ్య పెంచడంలో జగన్ రికార్డు



- దేశంలోనే రెండవ స్థానం తెచ్చిన ఘనత ఆయనదే
- ఏం చూసినా జగన్ మాయే తప్ప ఏమీ లేదు
- ఐటి పార్క్ అడిగితే భరత్ చిల్డ్రన్స్ పార్క్ తెచ్చాడు
- కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే నిరుద్యోగులకు మేలు
- అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే
- రాజమండ్రి సిటీ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జాబ్ కేలండర్ ఇస్తానని చెప్పిన జగన్ యువతను దారుణంగా మోసంచేశారని, ఫలితంగా దేశంలోనే నిరుద్యోగులున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందని రాజమండ్రి సిటీ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఎద్దేవా చేసారు. ఈ రాష్ట్రంలో యువతకు ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంతెందుకు 21, 000వేలమంది యువత ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్నట్లు వైఎస్ షర్మిల స్వయంగా చెప్పారని ఆయన గుర్తుచేసారు. స్థానిక తిలక్ రోడ్డులోని యాక్సిస్ బ్యాంక్ పక్క రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నెగ్గిన వెంటనే మెగా డీఎస్సీ తీస్తానని చెప్పిన జగన్ మేనిఫెస్టోలో కూడా పెట్టారని, ఇది నమ్మిన పదిలక్షల మంది యువత ఆశతో సన్నద్ధమయ్యారని, తీరా చూస్తే వారి ఆశలు అడియాసలు అయ్యాయని అన్నారు. ఏటా డీఎస్సీ అని కూడా అన్నారని చివరకు అది దగా డీఎస్సీ అయిపోయిందని ఆయన పెదవి విరిచారు. ఇవన్నీ గమనించిన ఎన్డీయే కూటమి నిరుద్యోగ యువతకు మేలు చేయాలని భావించి మెగా డీఎస్సీ హామీ ఇచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీపైనే చంద్రబాబు తొలి సంతకమని ఆయన చెప్పారు. జగన్ ప్రభుత్వంలో ఏం చూసిన మాయెనని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మేనిఫెస్టోని దైవంగా చెప్పే జగన్ మరి మేనిఫెస్టోలో చెప్పిన జాబ్ కేలండర్ అంశం ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఒక్కటంటే ఒక్కటైనా జాబ్ కేలండర్ ఇచ్చారా అని ఆయన నిలదీశారు. దైవంగా భావించే మేనిఫెస్టోని అమలు చేయనప్పుడు కొత్తగా 2024లో మేనిఫెస్టో ఇస్తే జనాలు ఎలా నమ్ముతారు మిస్టర్ సీఎం, యువత ఎలా నమ్ముతారు మిస్టర్ జగన్ అని ఆయన ప్రశ్నించారు. ఇక నిన్ను నమ్మే పరిస్థితిలో లేం అని అన్నారు. తెలుగుదేశం హయాంలో ఎన్నో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని, రెండు డిఎస్సీలు ఇచ్చామని, గ్రూప్ వన్ , గ్రూప్ టు , పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని, కియో, వంటి ఎన్నో పరిశ్రమలు తెచ్చామని మేము చెప్పుకోడానికి ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని, వైసిపి వచ్చాక అన్నీ పాడుచేసారనే ఆదిరెడ్డి వాసు విమర్శించారు.

ఐటి పార్క్ అడిగితే ఎంపీ భరత్ రామ్ చిల్డ్రన్స్ పార్క్ తెచ్చాడని ఆదిరెడ్డి వాసు ఎద్దేవా చేసారు. చదువుకుని ఉద్యోగాలు లేక యువత ఇంట్లో ఉంటె, ఒక గొడవ, బయటకు వస్తే, పక్కింటోళ్లు ఇంకా ఉద్యోగం రాలేదా అనే దెప్పిపొడుపులు భరించలేక యువత నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. జాబ్ మేళాలు పెట్టి రికార్డు పరంగా ఎంతమందికి ఉపాధి ఇచ్చారని భరత్ ని ఆయన ప్రశ్నించారు. అపాయింట్ లెటర్లు తూతూ మంత్రంగా ఇవ్వడమే తప్ప వాస్తవానికి ఉద్యోగాలు లేవన్నారు. అన్నొచ్చాడు, ఉద్యోగాలు ఇస్తారని అనుకుంటే, బ్లేడ్ బ్యాచ్ లు, గంజాయి బ్యాచ్ లు వచ్చాయని ఆయన ఎద్దేవా చేసారు. చదువుకుని కూడా చేపలు, కూరలు అమ్మకునే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన చెందారు. రాజమండ్రిలో ఐటి హబ్ తెస్తామని, స్థానిక యువతకు పరిశ్రమలలో 33శాతం ఉద్యోగాలు ఇస్తామని , ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమలు పెట్టుకోడానికి కృషి చేస్తామని అన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు నెలకు రెండువేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, యువత ఉపాధికి డిక్లరేషన్ ఇస్తామని, యువత బాధ్యతగా వ్యవహరిస్తామని అదిరెడ్డి వాసు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్, రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్, తెలుగు యువత నగర అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి బుజ్జి, తెలుగు యువత నాయకులు మునిసి బాబూరావు, వెల్లంకి జయరామ్, రాజమండ్రి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి ఈతలపాటి రవి, ఉపాధ్యక్షులు చింతపల్లి నాని, నగర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శులు కండికొండ అనంత్, దుద్దేటి నాగేంద్ర, కార్యదర్శి తాడి దుర్గా ప్రసాద్, రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్రా చిన్ని, టి ఎన్ ఎస్ ఎఫ్ రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి సుభాష్‌ను గెలిపించండి
### - అంగటి రాజేష్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** బుధవారం రామచంద్రపురం నియోజకవర్గం ప్రచారంలో భాగంగా రామచంద్రపురం పట్టణంలో 10వ వార్డులో ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ బావ అంగటి రాజేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి ఉమ్మడి పార్టీల అభ్యర్థి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న వాసంశెట్టి సుభాష్‌కి ఓటు వేసి సుభాష్‌ని గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజేపీ నాయకులు రేవు శీను, కంచుమర్తి బాబురావు, నారపరెడ్డి బలరాం, కుడుపూడి దినేష్ కుమార్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీరు లేక ప్రజల ఇక్కట్లు





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలులో త్రాగునీటి పథకం ద్వారా గత ఎమ్మెల్యే వంగా గీతా విశ్వనాథం సుమారు 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో సురక్షిత మంచినీరు పథకం ప్రవేశపెట్టారు కానీ గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సురక్షిత మంచినీటి పథకం కాస్త రాను రాను కలుషిత మంచినీటి పథకంగా మారిందని పలువురు స్థానిక ప్రజలు గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడచిన 20 రోజుల నుండి గొల్లప్రోలు పట్టణంలో ప్రజలకు కుళాయిల ద్వారా చుక్క మంచి నీరు రాకపోవడంతో ప్రజలు మంచినీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరి కొంతమంది గొల్లప్రోలు రైల్వే స్టేషన్ అవతల సుమారు రెండు కిలోమీటర్లు పంట పొలాలకు వెళ్లి మంచినీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీ పరిధిలో 8వ వార్డు, ఒకటో వార్డు దేవీనగరం సూరంపేట పెద్ద వీధి కుళాయిలకు చుక్క మంచినీరు రాకపోయినా ప్రజలకు తాగునీరు అందించవలసిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలకు మంచినీటి ఇక్కట్లు మరింత ఆందోళన పుట్టిస్తున్నాయని గొల్లప్రోలు ప్రజలు పేర్కొంటున్నారు. దీనిపై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి నిలిపి యుద్ధ ప్రాతిపదిగిన గొల్లప్రోలు ప్రజలకు సురక్షిత త్రాగునీరు విడుదల చేయాలని ప్రజలు అధికారులను కోరుచున్నారు. లేనిపక్షంలో నగర పంచాయతీ అధికారులు తీరుపై కార్యాలయం ఎదురుగా రాస్తరోకో నిర్వహిస్తామని మహిళలు హెచ్చరిస్తున్నారు.

## వైసీపీ నాయకుడు చింతకాయల శ్రీను జనసేన పార్టీలోనికి చేరిక






**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోనికి వందలాదిగా చేరుతున్నారని పంతం నానాజీ అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ చింతకాయల శ్రీను, తన అనుచరులు 300 మంది జనసేన పార్టీలోనికి చేరారు. వీరందరినీ కూటమి అభ్యర్థి పంతం నానాజీ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ చింతకాయల శ్రీను మాట్లాడుతూ వైసీపీలో మత్స్యకారులకు గుర్తింపు లేదని, ఐదేళ్లుగా ఏ ఒక్క పని చేయలేదని ఆయన అన్నారు. కరప గ్రామానికి చెందిన 15 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలోనికి చేరారు. అలాగే 48వ డివిజన్‌కు చెందిన కొల్లబత్తుల రాజు సమక్షంలో 60 మంది పురుషులు, మహిళలు సంయుక్తంగా జనసేన పార్టీలోనికి నానాజీ సమక్షంలో కండువా కప్పుకుని చేరారు.

## గాడిమొగలో బుచ్చిరాజు ఎన్నికల ప్రచారం



**అమలాపురం,మేజర్‌న్యూస్:** ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని తాళ్ళరేవు మండలం గాడిమొగ గ్రామంలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సుబ్బరాజు తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోపై హర్షంతో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఫోటోలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఆలోచించి అన్ని వర్గాలవారిని ఆదుకునేలా మేనిఫెస్టో రూపొందించడం జరిగింద`న్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేదల పాలిట వరాలు అని రైతులకు, మహిళలకు, యువతకు మేనిఫెస్టోలో పూర్తి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు ఇంటింటా తిరిగి రాబోయే కూటమి ప్రభుత్వం చేపట్టనున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటును అభ్యర్ధించారు.

## పింఛన్ల పంపిణీలో జిల్లాలో మొదటి స్థానంలో అల్లవరం మండలం
### - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** 1వ తేదీ నుండి 5 వ తేదీ వరకు ఇళ్ళ వద్ద పింఛన్ల పంపిణీలో మొత్తం 2678 పింఛన్లుకు గానూ మొదటిరోజునే 2401 పింఛన్లు పంపిణీ చేసి 89.66% పురోగతితో అల్లవరం మండలం జిల్లాలోని 22 మండలాలు, 4 మున్సిపాలిటీలలో ప్రథమ స్థానం సాధించింది. ఇంకా 277 పింఛన్లులో చనిపోయినవారు, తాత్కాలికంగా గ్రామంలో లేని వారు అధికంగా ఉన్నారు. వారికి కూడా గ్రామంలోకి రాగానే పింఛను సొమ్ము పంపిణీ చేయాలని వెల్ఫేర్ అసిస్టెంట్స్ ను ఆదేశించడం జరిగింది. ప్రథమ స్థానం సాధించినందుకు జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డా.శివ శంకర ప్రసాద్ ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ ను అభినందించారు. బుధవారం ఉదయం నుండి సచివాలయంలు విజిట్ చేస్తూ పర్యవేక్షణ చేసి కార్యాలయం నుండి కూడా సాయంత్రం వరకు పురోగతి గంటగంటకు తెలుసుకుంటూ, సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సచివాలయం సిబ్బందిని అభినందించడం జరిగిందని తెలిపారు.

# సంక్షేమమే శ్రీ రామరక్ష

4పేజి తరువాయి

అన్నదాతలకు అందించిన వ్యవసాయ పెట్టుబడులు, గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు ద్వారా ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ చేస్తున్న ప్రసారం విశేషంగా ఆకట్టుకుంటుంది. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కొత్తపేట నియోజకవర్గం నుంచి అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ చేస్తున్న ప్రచారానికి విశేష ఆదరణ లభిస్తుంది ఉమ్మడి కూటమి అభ్యర్థి చేస్తున్న అవాస్త ప్రసారాలను విశ్వసించకుండా గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తించి గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుకు వెళ్లే మనస్తత్వం ఉన్న జగ్గిరెడ్డిని గెలిపించాలని ప్రజలు కోరుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ అవ్వ తాతలకు ఇతర వర్గాల వారికి ప్రకటించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తూ కొత్తపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విజయ కేతనం అందించే దిశగా వడివడిగా అడుగులు వేస్తూ కొత్తపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ప్రచార పర్వంలో ముందుకు సాగుతున్నారు. కొత్తపేట నియోజకవర్గ నుంచి చిర్ల జగ్గిరెడ్డి నాల్గవసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తారని కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో జగ్గిరెడ్డి విజయానికి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు

## అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఇద్దరు జెఎన్టీయుకె విద్యార్థులు ఎంపిక
### - అభినందించిన విసి ప్రసాదరాజు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లో సిఎస్‌ఈ మొదటి సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అమెజాన్ వావ్‌లో భాగంగా అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఎంపికైనట్లు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు బుధవారం ఉదయం విసి ఛాంబర్ నందు ఉపకులపతి అభినందనలు తెలియజేశారు.యుసిఇకె సిఎస్‌ఈ విభాగంలోని మొదటి సంవత్సరం విద్యార్థులు జి.పద్మప్రియ, ఎం.కవితలు అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఎంపిక కావడం అభినందనీయమని ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు పేర్కొన్నారు. అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ అనేది కంప్యూటర్ సైన్స్ మరియు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ & మ్యాథమెటిక్స్ (స్టెమ్) ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ ద్వారా యువతను భవిష్యత్తు కెరీర్ కోసం సిద్ధం చేయడానికి అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ ఉపకరిస్తుందన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు సృష్టికర్తలుగా, ఆలోచనాపరులుగా, మెరుగైన సమాజాన్ని నిర్మించేలా వారి సామర్థ్యాలను వెలికితీయవచ్చునన్నారు. అమెజాన్ ఫ్యూచర్ ఇంజినర్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యేందుకు నిర్వహించిన ప్రత్యేక సెమినార్లు, శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగపర్చుకునేలా చర్యలు చేపట్టిన ప్రిన్సిపల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, సిఎస్‌ఈ విభాగాధిపతి ప్రొ.ఓ.శ్రీనివాసరావు, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.అరవ కరుణ, అధ్యాపకులను, ప్రోగ్రామ్‌కు ఎంపికైన విద్యార్థులను ఉపకులపతి ప్రత్యేకంగా అభినందించారు.జెఎన్‌టియుకె విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో కొలువులు సాధించేలా అన్ని విధాలా శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, భావ వ్యక్తీకరణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.సిఎస్‌ఈ విభాగాధిపతి ప్రొ.ఓ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులకు కోడింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై అవగాహన కలిగించేలా శిక్షణ అందిస్తున్నామన్నారు.

యుసిఇకె ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.అరవ కరుణ మాట్లాడుతూ అమెజాన్ వావ్ ప్రోగ్రామ్‌కు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించిన ఎంపిక పోటీల్లో 500మంది బాలికలు మాత్రమే ఎంపికయ్యారని, వీరిలో యుసిఇకె విద్యార్థులు ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. వీరికి సంవత్సరానికి రూ.50వేలు చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ.2లక్షలు స్కాలర్‌షిప్‌తో పాటు ల్యాప్‌టాప్, ఫెయిడ్ ఇంటర్న్‌షిప్స్, అమెజాన్ కంపెనీలో మెరుగైన ప్యాకేజీతో శాశ్వత పద్ధతిలో ఉద్యోగం లభించే అవకాశం ఉందన్నారు.

అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన గంటి పద్మప్రియ స్వస్థలం ధవళేశ్వరం. పద్మప్రియ తండ్రి గంటి ఆనంద్ కారు డ్రైవర్‌గా చిరుద్యోగం చేస్తుండగా తల్లి గంటి విజయ గృహిణి. అదేవిధంగా మండపాటి కవిత స్వస్థలం గుంటూరు జిల్లాలోని ముప్పరాజువారిపాలెం. కవిత తండ్రి మండపాటి ఏడుకొండలు వ్యవసాయం చేస్తుండగా తల్లి మండపాటి వెంకటరత్నం గృహిణి అని ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. అరవ కరుణ తెలిపారు.

## వైసీపీ అరాచక పాలన అంతం-కూటమి విజయం తథ్యం - వల్లభనేని చందు



ఎటపాక, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన త్వరలోనే అంతం అవుతుంది అని, కూటమి విజయం తథ్యం అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు అన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో రాష్ట్ర ప్రజలకు తెలుసు అని, ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. ఎన్డిఏ కూటమి అధికారంలోకి వస్తే కేంద్రం నుండి నిధులు రాబట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలో ప్రథమంగా ఉండాలి అంటే ఒక్క బాబు తోనే సాధ్యం అన్నారు. అలానే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాలి అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మిరియాల శిరీష దేవి మరియు అరకు పార్లమెంట్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత కి ఓటు వేయాలి అన్నారు. బాబు సూపర్ సిక్స్ హామీలు అందరికీ తెలియచేసే విధంగా పార్టీ రూపొందించిన "బాబును రప్పిద్దాం" కార్యక్రమం బుధవారం లక్ష్మీపురం పంచాయితీ పట్టుచీర గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కణితి మధు బాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ సిక్స్ హామీలు మరియు జగన్ పరిపాలనలో మోసపూరిత పథకాల గురించి, బాబు వస్తె అభివృద్ధి ఏ విధంగా ఉంటుంది అనేది ఏటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు ప్రజలకు వివరించారు.

## పిల్లి సూర్య ప్రకాష్‌కే మా సంపూర్ణ మద్దతు
### - పాస్టర్స్ ఫెలోషిప్ సంఘస్తులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామం పేపకాయల బాబ్జి కల్యాణ మండపం నందు మండల (పాస్టర్స్ ఫెలోషిప్ ఆత్మీయ సమావేశం) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ మరియు నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న పాస్టర్ ఫెలోషిప్ అందరికీ నేను అండగా ఉంటానని మీ మద్దతుతో రాబోయే రోజుల్లో మేము మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలానికి సంబంధించి ఒక కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని వారికి ఆయన హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ సంఘస్తులు అందరూ సూర్య ప్రకాష్‌కి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘన సన్మానం చేశారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గం తరపున పాస్టర్స్ ఫెలోషిప్ అందరూ సూర్యప్రకాష్ పూర్తి మద్దతు ఇస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల ఫెలోషిప్ పాస్టర్స్ మరియు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయంలో ఐజి ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో కర్ణాటక రాష్ట్ర ఇన్స్పెక్టర్ జనరల్ మరియు ఎలక్షన్ అబ్జర్వ్ అయిన చంద్రకాంత్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ సిబ్బంది, అర్చకులు ఘనస్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఆలయం తరుపున అర్చక బృందం ఇన్స్పెక్టర్ జనరల్ చంద్ర కాంత్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## పేదలకు సేవ చేయడమే మా లక్ష్యం

– ద సర్వ్ ఫౌండేషన్ సంస్థ



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కాలానుగుణంగా పేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని ద సర్వ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో ఒకవెహికల్ మీద చెప్పులు తీసుకుని వచ్చి అక్కడ ఉన్న పేదలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సమస్త ప్రతినిధులను ప్రశ్నించగా తమది చాగల్లు మండలం బ్రాహ్మణ గూడెం అని పేర్కొన్నారు. కాలానుగుణంగా తమ సంస్థ సేవలందిస్తోందని డిసెంబర్ నెలలో పేదలకు దుప్పట్లు, అదేవిధంగా వేసవికాలం చెప్పులు వర్షాకాలంలో గొడుగులు పేదవారికి పంపిణీ చేస్తామన్నారు. తమ గ్రామంలో రోజుకి 25 మందికి అల్పాహారాన్ని అందజేస్తున్నామని తెలిపారు. కొందరు వృద్ధులు మాట్లాడుతూ చెప్పులు కొనుక్కునే పరిస్థితులేని తమకు ఈ విధంగా సహాయం అందించటం సంతోషమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన ప్రతినిధి రాజేశ్వరరావు, చాపల బ్రహ్మానందం చాపల చిట్టిబాబు, చాపల సంతోష్, వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**అంబాజీపేట, మేనేజర్ న్యూస్ :** కార్మికులంతా ఐక్యంగా ఉండి చట్టాలను కాపాడుకోవాలని పలువురు కార్మికులు పేర్కొన్నారు. అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ, ఆశా, 108, 104, మిడ్డేమీల్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముక్కామల, మాచవరం, కె. పెదపూడి తదితర గ్రామాల్లో తాపీమేస్త్రీ, కొబ్బరి వలుపు, దింపు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.

# రెండో స్థాయి ర్యాండమైజేషన్ నిర్వహణ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రెండో లెవెల్ ర్యాండమైజేషన్ పోటీలో ఉన్న అభ్యర్థులు, అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో నిర్వహించడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్, నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి, పార్లమెంటుకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లు ఉన్న స్ట్రాంగ్ రూములు రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వతంత్ర అభ్యర్థులు సమక్షంలో ఓపెన్ చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ముందుగా పాడేరు నుండి ఎన్నికల పరిశీలకులు కె.వివేక్ నందన్, జిల్లా ఎన్నికల అధికారి యం.విజయ సునీత ర్యాండమైజేషన్ ప్రక్రియ ఏ విధంగా నిర్వహించుచున్నది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఎంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాండమైజేషన్‌కు హాజరైనవారి వివరాలు రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటుకు, అసెంబ్లీకి వేరువేరుగా 518 ఈవీఎంలు, 518 వివి పాడ్లు స్ట్రాంగ్ రూములో 24 %ఇ%7 భద్రత సీసీ టీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పార్లమెంటుకు, అసెంబ్లీకి వేరువేరుగా ఐరన్ రేక్ లలో ఒకటి నుండి 399 వరకు పోలింగ్ కేంద్రాలకు సీరియల్ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికల





నిబంధనలు ప్రకారం ఒక యాప్ ప్రకారం ఐడీ నెంబర్ వస్తుందని, ఆ ఐడీ నెంబర్ ప్రకారం కోడ్ వస్తుందని, ఆ కోడ్ ప్రకారం సీరియల్ ఐరన్ రేక్‌లలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిలకు రిటర్నింగ్ అధికారి వివరించారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 12 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని, ర్యాండమైజేషన్ పై ఎవరికైనా అనుమానాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రిటర్నింగ్ అధికారి వివిధ పార్టీల ప్రతినిధులకు తెలియ చేయడం జరిగింది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా అధికారులకు సిబ్బందికి సహకరించాలని రిటర్నింగ్ అధికారి వివిధ పార్టీలకు సంబంధించిన రాజకీయ నాయకులకు ప్రతినిధులను రిటర్నింగ్ అధికారి కోరడం జరిగింది. ముందుగా అసెంబ్లీ, పార్లమెంటుకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లు స్ట్రాంగ్ రూములు రాజకీయ పార్టీల సమక్షంలో రిటర్నింగ్ అధికారి సీలు ఓపెన్ చేసి రూములలో ఉన్న ఈవీఎంలు, వివి ప్యాడ్ల రూములను రిటర్నింగ్ అధికారి రాజకీయ ప్రతినిధులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ.కృష్ణ జ్యోతి, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ తాసిల్దార్లు బి.రాజు, రామకృష్ణ, సుబ్బారావు, శివ, శ్రీధర్, బాలాజీ, చైతన్య, విశ్వనాథ్, రవీంద్రబాబు, సత్యనారాయణ, సరిత, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహన్‌రావు పాల్గొన్నారు.

## చెందుర్తిలో వైసిపి ఇంటింటా ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తి వైసీపీ నాయకుడు కోనేటి పెద్ద కాపు ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కోనేటి పెద్దకాపు ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే వృద్ధులకు వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే ప్రతి ఇంటి వద్ద వైయస్సార్ పార్టీ బలపరిచిన పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమం శెట్టి సునీల్ కు మీ అమూల్యమైన ఓట్లు అన్ని ఫ్యాన్ గుర్తుపై ముద్రించాలని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు చెందుర్తి ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు వైసీపీ కార్యకర్తలతో స్థానిక సగరపేటలో విస్తృత ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట వైయస్సార్ పార్టీ దళిత సీనియర్ నాయకుడు పిల్లా బుల్లి బాబ్జి, గ్రామ సర్పంచ్ అల్లి పాపా దంపతులు, వైస్ ఎంపీపీ బత్తిన మంగా, వైసీపీ సీనియర్ నాయకుడు కుక్క సుబ్బారావు, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు పిలక కోటన్న, వైసీపీ సీనియర్ నాయకుడు కోనేటి సత్యనారాయణ దత్తుడు, ఎంపీపీ అరిగెల రామన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 9 మంది అరెస్ట్

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ స్కూల్ వెనుకవైపు గల ఇసుక లంకల్లో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.23,100లు స్వాధీన పరచుకోవడం జరిగినది. కేసు నమోదు చేసి రావులపాలెం ఎస్సై రాజేష్ దర్యాప్తు చేస్తున్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్పీ





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గొల్లప్రోలు మండల పరిధిలో సమస్యత్మక ప్రాంతాల్లో గల పోలింగ్ కేంద్రాలను బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పరిశీలించారు. మండల పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలైన తాటిపర్తి, చిన్నజగ్గంపేట గ్రామాల్లో ఎస్పీ పర్యటించారు. మొదటగా చిన్నజగ్గంపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 17,18 పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం తాటిపర్తి గ్రామం చేరుకున్న ఎస్పీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 25, 26, 27, 28 పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. తదనంతరం ఎస్పి తిరిగివెళుతూ పాఠశాల ఆవరణంలో క్రికెట్ ఆడుతున్న విద్యార్థులను గమనించి అక్కడికి చేరుకున్నారు. విద్యార్థులకు కొంతసేపు ముచ్చటించి తాను క్రికెట్ ఆడతానని వారితో చెప్పారు. దీంతో విద్యార్థులు ఎస్పీని క్రికెట్ ఆడేందుకు అంగీకరించడంతో ఎస్పీ సతీష్ కుమార్ బ్యాట్ పట్టుకుని ప్లేయర్‌గా మారిపోయారు. కొంతసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. తనకు క్రికెట్ అంటే ఎంతో ఇష్టమని తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట గొల్లప్రోలు ఎస్సై బాలాజీ, పలువురు రెవిన్యూ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా మేడే దినోత్సవం

– దేశంలో పాలకులు రోజురోజుకు కార్మిక హక్కులను కాలరాస్తున్నారు

– సిఐటియు నాయకులు ఆవేదన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** దేశంలో పాలకులు రోజురోజుకు కార్మిక హక్కులను కాల రాస్తున్నారని సిఐటియు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో బుధవారం మేడే ఘనంగా నిర్వహించారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక సంగం భవనం వద్ద సిఐటియు ఆధ్వర్యంలోప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు వీరబాబు అరుణ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకుల చేతుల మీదుగా అరుణ పతాక ఆవిష్కరణ జరిగింది..ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికిసిఐటియు మండల కన్వీనర్ పి రామరాజు అధ్యక్షతన కాకినాడ సిఐటియుఅధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ మేడే విశిష్టతను తెలియజేశారు. 1886లో అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పుట్టిన మేడే అనతి కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా కార్మికులను సంఘటితం చేసిందన్నారు. భారత దేశంలో 1923 లో సింగారవేలు చెట్టియార్ నాయకత్వం లో తొలిసారిగా మద్రాసు లో మేడే జరిగిందని మేడే స్ఫూర్తితో హక్కుల రక్షణకై పోరాటాలు సాగిద్దామన్నారు. గిరిజన సంఘం మండల నాయకులుచికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ కార్మికులే ఈ సమాజాన్ని నడిపిస్తున్నారని కొనియాడారు. కార్మిక కర్షక ఐక్యత తో సమాజం అభ్యుదయ మార్గం లో పయనిస్తుందన్నారు, సిఐటియు నాయకులు పలివెల వీరబాబు అభ్యుదయ గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాలు అయిన శ్రీ విఘ్నేశ్వర తాపీ మేస్త్రీల సంఘం, సీతారామరాజు ఎలక్ట్రికల్ సంఘం,అంగన్వాడి,ఆశ వర్కర్ల సంఘం, గిరిజన సంఘం చేతువృత్తులు దారుల,గిరిజన సంఘం,యుటీఎఫ్,మండల నాయకులు ఎన్ అచ్చారావు,ఎస్ నాగు,చిన్ని రాంబాబు, నాగు,భద్రం,కె వెంకటలక్ష్మి, ఎం రమేష్,టి.శ్రీను,ఎన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల పోరాటాల ఫలితమే మేడే





**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికులు తమ హక్కులను పోరాటాలతో సాధించిన సందర్భంగా జరుపుకునే పండగే మేడే. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా స్థానిక వినోద్ మిశ్రా నగర్లో ప్రపంచ శ్రామిక వర్గం హక్కుల పోరాటదీక్ష 138, వ ,మేడే దినోత్సవం,సిపిఐ (ఎం ఎల్) వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వ లో ఘనంగా జెండా ఆవిష్క రణ,,వేడుకలు బుధవారం నిర్వహించారు. తొలుత వినోద్ మిశ్రా, అల్లూరి సీతారామరాజు తదితర విప్లవ నాయకుల విగ్రహాలకు పూలమాలవేసి అమరవీరులకు జోహార్ అర్పించారు. కార్మికుల అరుణ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం సిపిఐ వినోద్ మిశ్రా వ్యవస్థాపక రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ 1986. సం "లో. చికాగోలో చిందిన కార్మికుల రక్తం నుండి పుట్టిన ఎర్ర జెండా ఎనిమిది గంటల పని దినం కోసం, పని భద్రత జీవన కోసం ,పనిలో రక్షణ కోసం జీవన ప్రమాణాల మెరుగుదల కోసం పోరాడి అనేక హక్కులు సాధించిన రోజు మేడే అన్నారు అంతర్జాతీయ శ్రామికుల,,సంపద సృష్టించే కార్మికుల ఎంతో పోరాడి సాధించుకున్న చట్టాలను దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేందుకు కార్మికులకు ద్రోహం చేస్తున్నాడని 44 చట్టాలు రద్దుచేసి నాలుగు డాబర్ కోడ్లు గా సవరించడం అన్యాయం అని సిపిఐ (ఎంఎల్ )వినోద్ మిశ్రా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం చేసిన బిజెపిని దానితో జత కట్టిన ఎన్డీఏ కూటమికి ఓటు వేద్దామా..? పరోక్షంగా కేంద్రంలో బిజెపిని బలపరుస్తున్న ,వైఎస్సార్సీపికి. ఓటు వేద్దామా? ఎందుకంటే వీళ్లందరూ ఒకేగూటి పక్షులు నేడు జరుగుతున్న అధికార అహంకారంతో తమ స్వార్థ రాజకీయప్రయోజనాల కోసం పార్టీలు మారు తూనే ఉన్నారు, పదవుల కోసమే తప్ప ,ప్రజల ప్రయోజనాలకోసం కాదు ,ఈరోజు ఒక పేదవానికి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు రూపాయి ఇచ్చి పది రూపాయలు టాక్స్ రూపంలో ప్రజల దగ్గర నుండి లాక్కుంటా ఉన్నారు. దేశంలో బిజెపిపాసింజ దేశ సంపద నాశనం తప్ప ఇంకేముంది. 35 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ,35 రూపాయలు కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ పై టాక్స్ భారం ప్రజలపై వేశారు మన వంటగ్యాస్ గతంలో 400 .రూ. ఉండేది ప్రస్తుతం 1100, పెరిగింది.దీని ప్రభావంతో రవాణా కారణంగా నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయి శ్రమజీవులకు. శాశ్వతంగా మరిచిపోవుటకు మన రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నకిలీమద్యపానాన్ని తయారుచేసి 30 సంవత్సరాలు వయసులోనే అనారోగ్యంతోమనిషిమరణానికి దారి తీసే విధంగా బ్రాందీ బాటిల్స్ తయారు చేస్తున్నా జగన్ ప్రభుత్వం కాదా?మనదేశం, దళితులు పై మహిళలుపై ఎన్నడూ లేని విధముగా హత్యలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. అవకాశవాద పార్టీలను ఓడించండి నీతి నిజాయితీ గల ప్రజల కోసం నిత్యం పోరాటాల చేస్తున్న నిజాయితీ పరులకువిప్లవ పార్టీలకి ఓటు వేయండి అదే ప్రపంచ కార్మికు ల .శ్రమజీవుల రక్తంతో తడిసిన. జెండా మేడే స్ఫూర్తితో మనం అందరం కలిసి. దోపిడి దుర్మార్గపు ప్రభుత్వాలను, బుద్ధి చెప్పి ఓటు రూపంలో ఓడించండి, ఈ కార్యక్రమంలో. వ్యవసాయ కూలీలు తాపీ కార్మికులు మహిళా కార్మికులు వెల్డింగ్ కార్మికులు గిరిజనులు మరియు సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు. గుమ్మడి పాదాల మ్మ గండేటి నాగమణి కందుల వరలక్ష్మిసోమల కుశల నాగులపల్లి అర్జునుడు కందుల క్రాంతి,కొంతం రాజు పందిరి ధర్మరాజు గుణపు సాయి గుమ్మడి రమణ చందక ప్రసాద్ హిండీబిల్లీ వంశీ, సాచుపల్లి సాయి కాకర అర్జున్ పప్పుల రాజు కోన గంగ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో పాలన కుంటుబడింది

– పంతం నానాజీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** వైసిపి హయాంలో పాలన కుంటి బడిందని, బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పూర్తిగా మొండిచేయి చూపించారని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామంలో టిడిపి కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి, గాజు గ్లాస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తొలుత గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని పంతం నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి పంతం నానాజీ మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని, ప్రధానంగా త్రాగునీరు, డ్రైనేజీ సమస్య వంటి మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రజలు కోరుకున్న పొత్తు కావడంతో ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజా మద్దతు మెండుగా ఉందన్నారు. కాకినాడ రూరల్ లో వైసిపి పార్టీ దొంగ ఓట్లు వేసేందుకు పావులు కదుపుతుందన్నారు. వైసిపి రాక్షస పాలన నుండి విముక్తి కలిగించడానికి, పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమికి వెన్నుముకగా నిలిచారన్నారు. జన స్పందన చూస్తుంటే కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పంతం నానాజీకి 30 వేల మెజారిటీ వస్తుందన్నారు. ప్రజాక్షేత్రంలో ధైర్యంగా ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థించే ధైర్యం వైసిపి పార్టీకి లేదని, కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలతో తాము అధికారంలోనికి రావడం సునాయాసమని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు గాజు గ్లాస్ కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ టిడిపి కోకో కన్వీనర్ కటకం శెట్టి బాబి, ఎలక్షన్ కోఆర్డినేటర్ టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పింకే శ్రీనివాస్ బాబా, టిడిపి నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, సీతయ్య దొర, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది





- కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్
- 14వ డివిజన్లోఆదిరెడ్డి శ్రీనివాస్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం
- పూల వర్షంతో స్వాగతం– హారతులు పట్టిన మహిళలు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మెగా డీఎస్సీ అంటూ జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. స్థానిక 14వ డివిజన్లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి ఇంటింటికి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిన ఆదిరెడ్డి శ్రీనివాస్ కు స్థానిక మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేస్తుందన్నారు. తమకు అధికారమిస్తే యువతకు భారీగా ఉద్యోగాల కల్పనతో పాటు పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రాగానే 60 రోజుల్లోనే మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం పెడతామని చంద్రబాబు నిరుద్యోగులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 11 సార్లు డీఎస్సీ పెట్టిన ఘనత టిడిపిదేనని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నది కూటమి ధ్యేయమన్నారు. ఇవన్నీ జరగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కాగా స్థానికంగా ఉన్న వైఎస్సార్సీపీకి చెందిన కీలక నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఈతలపాటి కృష్ణ, ఈతలపాటి రవి, బంగారు నాగేశ్వరరావు, యర్రంశెట్టి రాజ్ కుమార్, ప్రతాప్ యాదవ్, నీలాపు వెంకటేశ్వరవు, ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, కూరాకుల తులసి, కర్ణం లక్ష్మీ నాయుడు, దంగేటి అన్నవరం, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కొండబాబు కుటుంబ సభ్యులు







కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వనమాడి కొండబాబు తరపున వారి కుటుంబ సభ్యులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొండబాబు తరపున కుమారుడు వనమాడి హేమంత్ కుమార్ స్థానిక 16వ డివిజన్ నందు, కోడలు డాక్టర్ హనీషా స్థానిక 12 వ డివిజన్ నందు, కొండబాబు అన్న కుమారుడు వనమాడి శివప్రసాద్ స్థానిక 32 వ డివిజన్ నందు పర్యటించి డివిజన్లోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వనమాడి కొండబాబుని, గ్లాసు గుర్తుపై ఓటు వేసి తంగిళ్ళ ఉదయ్ కుమార్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రజా సంక్షేమ పాలన కూటమి అధికారంతోనే సాధ్యమని, ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావాలని కోరారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు, నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వస్తాయని, సంక్షేమ పథకాలు అందరికి సక్రమంగా అందలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందా లన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంఘాన్ని చిన్ని, తుమ్మల సునీత రమేష్, రిక్కా లక్ష్మి, మల్లాడి చిన్న, తోట రెడ్డి, కోనాడ ప్రకాష్, సికోటి శ్రీనివాస్, గొర్రెల గోపి, తుమ్మల కొండలరావు, గంపల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపుతోనే రాష్ట్రం అభివృద్ధి

– కారం వెంకటేశ్వర్లు, రవి కుమార్, రాంబాబు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి గెలుపుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మజీ జెడ్పి టీసి రవి కుమార్, టీడీపీ ఎస్సి సెల్ నాయకులు పలుపు లేటి రాంబాబు, టీడీపీ గిరిజన నాయకులు ఊకె ముత్తయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం మేడువాయి గ్రామంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం కూటమి గెలుపుతోనే అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని, భూ కబ్జాలు, అన్యాయలు, అరాచకాలు తప్పా అభివృద్ధి శున్యం అని విమర్శించారు. కావున వైసీపీ పార్టీకి ఓటు ద్వారా ప్రతిఒక్కరు బుద్ధి చెప్పాలని, కూటమి అధికారంలోకి రావాలి అని, కూటమి అధికారంలోకి రావాలంటే కమలం గుర్తుకు, సైకిల్ గుర్తుకు తప్పనిసరిగా ఓటు వెయ్యాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుగోజ్ మురళి, పెద్దినేని వెంకటేశ్వర్లు, గోసుల వీర్రాజు, కళ్యాణం రామకృష్ణ, తుర్రం సూర్యం, మువ్వా రాము, కోడి కాంతారావు, సుకురామ్, దేగల శ్రీరామ్మూర్తి, సజ్జ దార బాబు, ముత్యాలు, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు రంగనాథ్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో తెదేపా కూటమి ఎన్నికల ప్రచారం బుధవారం జోరుగా సాగింది. ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తనయులు రంగనాథ్, పెద్దాపురం నియోజక వర్గ జనసేన ఇంచార్జి తుమ్మల రామస్వామి (బాబు ), బీజేపీ కన్వీనర్ విత్తనాల వెంకట రమణ లు ఈ ప్రచారంలో పాల్గొనగా వీరికి గ్రామ ప్రజలు గజ మాలలు, హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో కూటమి పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను ప్రజలకు నాయకులు వివరిస్తూ సంక్షేమ పాలనకు కూటమి పార్టీని గెలిపించాలని కోరారు. అలాగే సామర్లకోట పట్టణంలో పట్టణానికి చెందిన ప్రముఖ వంశీ ట్రైలర్ తో పాటు రిటైర్ మున్సిపల్ ఆర్ ఐ వీరబ్బాయి మరో 30 మంది యువత తెదేపా లో చేరారు. వారికి పార్టీ కండువాలను వేసి ఎమ్మెల్యే రాజప్ప సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు అడబాల కుమార స్వామి, తోటకూర శ్రీనివాస్, బద్దుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, వల్లూరి దొర, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, గొంచాల గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎంసిసి కోడ్ తప్పనిసరిగా అనుసరించాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) తప్పనిసరిగా అనుసరించాలని, కులం, మతం పేరిట ఓట్లు అడగకూడదని సాధారణ ఎన్నికల పరిశీలనాధికారి రాజేష్ జోగ్‌పాల్ తెలిపారు. బుధవారం పెద్దాపురం ఆర్వో కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్వో సీతారామారావు, డిఎస్పీ కె.లతాకుమారిల అధ్యక్షతన అభ్యర్థులకు, ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలనాధికారి రాజేష్ జోగ్‌పాల్ తెలుపుతూ ఎన్నికల నిబంధన, నియమావళికి సంబంధించి ఏ విధమైన సందేహాలు ఉన్నా వెంటనే ఆర్వో కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవాలని, 85 సం.లు నిండినవారిని హోమ్ ఓటింగ్ అవకాశం ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని, అలాగే సెకండ్ రాండమైజేషన్ కోసం కూడా అభ్యర్థులకు, ఏజెంట్లకు ఆయన వివరించారు. ఈ సమావేశంలో పలు పార్టీల రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# 'ఆల్ ఫ్రీ బాబు' మాటలు నమ్మొద్దు.. నట్టేట ముంచేస్తాడు..



- 2014 మేనిఫెస్టోలో ఒక్కటీ అమలు చేయలేదు
- మళ్ళా ఇప్పుడు ప్రజలను వంచించడానికి బాబు హామీల ఎర..
- రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జగనన్నను ఆశీర్వదించండి
- వైసీపీతోనే సంక్షేమ పాలన..రాష్ట్రాభివృద్ధి
- పాత్రికేయుల సమావేశంలో రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్...

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నోరు విప్పితే అన్నీ అబద్ధాలే, ఒక్కటీ నిజం ఉండదని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. బుధవారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీ భరత్ టీడీపీ చంద్రబాబుపైనా, ఆ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోపై పలు ఆరోపణలు చేశారు. ఎన్నికలు వచ్చాయంటే ప్రజలను మోసం చేసేందుకు ఎన్ని అబద్ధాలైనా ఆడతారన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వరాలు జల్లు కురిపించడం, నెగ్గిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం చంద్రబాబు నైజాం అన్నారు. అందుకే దివంగత వైఎస్సార్ టీడీపీ చంద్రబాబును ఉద్దేశించి 'ఆల్ ఫ్రీ బాబు' అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2014 ఎన్నికలలో టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదు అన్నారు. ఇప్పుడు చంద్రబాబు అబద్ధాలు మార్క్ మేనిఫెస్టో చూస్తే..ఏ ఒక్కటీ అమలు చేయరనే విషయం ప్రజలందరికీ తెలుస్తోందన్నారు. హామీలు ఇవ్వడం, కుర్చీ ఎక్కాక ప్రజలను కరివేపాకు మాదిరిగా తీసి పారేయడం అలవాటే అన్నారు. గత 2014 ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ ఎక్కడ మాఫీ చేశారో చంద్రబాబు చెప్పాలని ఎంపీ భరత్ డిమాండ్ చేశారు. డ్వాక్రా రుణమాఫీ, చేనేత రుణమాఫీ ఎక్కడ చేశారు చంద్రబాబూ అని ప్రశ్నించారు. 'బాబు వస్తే జాబు గ్యారంటీ' అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో సహజంగానే యువత నమ్మి ఎంతో ఆశతో మీ విజయానికి కృషి చేస్తే తీరా సీఎంగా పదవిలోకి వచ్చాక నిరుద్యోగులకు ఎక్కడ న్యాయం చేశారో చంద్రబాబే చెప్పాలన్నారు. మహాలక్ష్మి పథకం పేరున కనీసం ఒక్కరికైనా (ఆడపిల్ల పుడితే) రూ.25 వేలు ఇచ్చారా అని ప్రశ్నించారు. 2014 ఎన్నికలలో ఏపీకి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, అమరావతి రాజధాని..ఇలా ఎన్నో ఎన్నెన్నో ప్రజలకు ఆశలు చూపి..సీఎం అయ్యాక ప్రత్యేక హోదా ప్రసక్తే లేదన్నారు. పోలవరం నిర్మాణంలో అన్నీ లోపాలే..సాక్షాత్తూ ప్రధాని మోదీయే చంద్రబాబుకు పోలవరం ఒక ఏటీఎంలా వాడుకుంటున్నారని ఆరోపించిన విషయం ఏపీ రాష్ట్ర ప్రజలందరికీ గుర్తేనన్నారు. ఇన్ని అబద్ధాలు, ఇన్ని మోసాలు చేసి, స్కీమ్ ల పేరుతో భారీ స్కామ్ లు చేసిన చంద్రబాబును, ఆయన మాటలు, ఆయన విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు పూర్తిగా నమ్మడం లేదన్నారు. 2018లో ఎన్డీఏతో విభేదించి బయటకు వచ్చిన చంద్రబాబు ప్రధాని మోదీ, అమిత్ షాపై ఎన్ని విమర్శలు, దుర్భాషలు, అవమానించే సంఘటనలు..ఇవన్నీ చంద్రబాబు మర్చిపోయినా బీజేపీ అగ్రనేతలు మరిచిపోలేదన్నారు.

అందుకే టీడీపీ మేనిఫెస్టో విడుదల సమయంలో బీజేపీ ప్రతినిధి సిద్దార్థ్ సింగ్ హావభావాలు చూస్తే ఎవరైనా గ్రహిస్తారన్నారు. చంద్రబాబు నోటికొచ్చినట్టు హామీలిస్తే దానికి ఎన్డీఏతో సంబంధం లేదన్నట్లుగా ఉందన్నారు. ఇది గమనించే చంద్రబాబు ఇది టీడీపీ మేనిఫెస్టో అని, ఎన్డీఏకు సంబంధం లేదని వివరణ ఇచ్చుకున్నారని చెప్పారు. బీసీలపై కానీ, కాపు సామాజిక వర్గంపై కానీ, మిగిలిన కులాలపై చంద్రబాబుకు ఏ మాత్రం ప్రేమ లేదన్నారు. కానీ వారి ఓట్లు కావాలని, అధికారంలోకి వచ్చాక 'ఆ నలుగురే' పంచుకుంటారని ఎంపీ భరత్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగనన్న అధికారంలోకి వచ్చాక ప్రజాధనాన్ని ప్రజలకే పంచిపెట్టారని, పేదరిక నిర్మూలనకే వెచ్చించారని, సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు తన 14 ఏళ్ళ సీఎం హోదాలో పేదల కోసం ఒక్క పైసా అందజేసిన సంఘటన లేదన్నారు. ఎంతసేపూ దోచుకోవడం, పంచుకోవడం, దాచుకోవడం తప్పిస్తే.. పేదల సంక్షేమం, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్క పథకాన్ని కూడా సమర్థవంతంగా అమలు చేయలేదన్నారు. ఇప్పుడైనా జైలుకు వెళ్ళకుండా తప్పించుకోవడానికి బీజేపీతో పొత్తుకు ఆరాటపడ్డారే కానీ..నిజంగా రాష్ట్రాభివృద్ధి, ప్రజల కోసం ఏ మాత్రం కాదన్నారు. బీజేపీతో ఎందుకోసం దేనికోసం పొత్తు పెట్టుకున్నారో ప్రజలకైనా చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి బీజేపీ హామీ ఇచ్చిందా..ప్రత్యేక నిధులు ఇస్తానందా..దేనికి మళ్ళా బీజేపీతో జత కట్టారో తెలపాలన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కు సంవత్సరానికి రూ.10 వేలు కోట్లు అన్నారు.. కనీసం రూ.2 వేల కోట్లు కేటాయించని చంద్రబాబూ మిమ్మల్ని ఇంకా ప్రజలు నమ్ముతున్నారని ఎలా అనుకుంటున్నారని సూటిగా ఎంపీ భరత్ ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్ అన్నారు..కాపు కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు అన్నారు..ఇవన్నీ ఎక్కడ చంద్రబాబూ అని ప్రశ్నించారు. మళ్ళా ఇప్పుడు చెంతాడంత జాబితాతో మేనిఫెస్టో తయారు చేసి ప్రజలను నమ్మించి మోసం చేయడం మీ వల్ల కాదని, ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎంపీ భరత్ హెచ్చరించారు. ప్రజారంజకంగా సంక్షేమ పాలన అందించిన జగనన్నను సీఎం చేయడానికి ఏపీ రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని, చంద్రబాబు ఎన్ని కుతంత్రాలు పన్నినా టీడీపీకి ఘోర పరాజయం తప్పదన్నారు. ఈ సమావేశంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ పరిశీలకుడు రావిపాటి రామచంద్రరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్, పాలిక శ్రీను, పోలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మేనిఫెస్టో విడుదలతో నూతన ఉత్సాహం..


- నిడదవోలు ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ లు విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో వలన మన రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు మేలు కలుగుతుందని ప్రజల్లోనూ కార్యకర్తలను నూతన ఉత్సాహాన్ని చూసామని నిడదవోలునియోజకవర్గం జనసేన తెలుగుదేశం భాజపాల ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. మే ఒకటో తేదీ బుధవారం పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు నిడదవోలు జనసేన తెదేపాల సమన్వయకర్త బోగవల్లి ప్రసాద్ తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వంఅధికారంలోకి రాగానే రూ.4 వేల పెన్షన్ ఇంటి దగ్గరే అందజేస్తుంది అన్నారు.జులై 1 న పెంచిన 1000 రూపాయలను ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి ఒకేసారి 7 వేల రూపాయలు పింఛన్ ఇంటి దగ్గరే అందిస్తుంది అన్నారు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట తప్పను, మడమ తిప్పను అని పదే పదే చెప్పిన వైయస్ జగన్.. అధికారంలోకి వచ్చాక హామీలను గాలికివదిలేసారనిమండిపడ్డారు. మాట తప్పిన, మడమతిప్పిన మనిషిగా జగన్ మిగిలిపోయారని ఆయన అన్నారు ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిని దగ్గుబాటి పురందేశ్వరి కి కమలం పువ్వు గుర్తుపై అలాగే నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి గాజు గ్లాస్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఇరువురిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు

## జగ్గయ్యచెర్వు కాలనీలో వైసిపి జోరుగా ప్రచారం

- ఇంటింటి ప్రచారంలో వైసీపీ శ్రేణులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు కాలనీలో వైసిపి శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. పిఠాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్థానిక వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు బండి రవి, చింతాడ నేలవేణి ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ అపార్ట్మెంట్ వద్ద ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐదేళ్ల సంక్షేమ పాలన చూసి సీఎం జగన్మోహన్ రెడ్డి ఓటు వేయాలని కోరుతున్నారని, మరలా వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తే శ్రామిక, కర్షక, బాధిత, పీడిత, అట్టడుగు బడుగు బలహీనవర్గాలకు మరింత మేలు జరుగుతుందని, ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య చెరువు వైఎస్ఆర్సిపి నాయకులు బండి సత్యనారాయణ, నల్లమిల్లి పవన్ కుమార్, మేడిశెట్టి ఉమా, శివ మరియు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'లక్ష్య'లో ఘనంగా ప్రారంభమైన సమ్మర్ క్యాంప్ వేడుకలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో కిండర్ వండర్ సమ్మర్ క్యాంప్ ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ ఎన్. శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా॥ ఎన్. సుగుణా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి, వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అదే విధంగా తమ చిన్నతనంలో ఇలాంటి సమ్మర్ క్యాంపులు ఉండేవి కావని ఈనాటి పిల్లలకు ఇలాంటివన్నీ అందుబాటులోకి రావడం వలన పోటీ ప్రపంచంలో అనేక అంశాలు ఈ క్యాంపులో నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు సెలవులను చక్కగా సద్వినియోగ పరుచుకోవడమే కాకుండా నేర్చుకోవాలనే ఆసక్తిని కనబరుస్తున్నారని తెలియజేసారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా॥ ఎన్.సుగుణా రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకుంటున్న వివిధ అంశాలను ప్రతీ ఒక్కరూ జీవితంలో సద్వినియోగ పరుచుకోవాలని, తార్కికశక్తిని, దేహధారుడ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, సృజనాత్మకత, గాన నైపుణ్యం మొదలైన విభాగాలలో వారి అభిరుచులను పెంపొందించుకోవడానికి ఈ "సమ్మర్ క్యాంప్" ఎంతగానో ఉపయోగ పడుతుందని మరియు విద్యార్థులకు సంగీతం, కుకింగ్, శ్లోకాలు, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, నృత్యం, కోడింగ్, స్టోరీ టెల్లింగ్, గుర్రపు స్వారీ మొదలైన విభాగాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో సరియైన శిక్షణ ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో ఎంతో ఉత్సాహంగా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అన్ని విభాగాలను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకుంటున్నారని మరియు విద్యార్థినీ విద్యార్థులకు సకాలంలో అవసరమైన పౌష్టిక ఆహారం, రుచికరమైన స్నాక్స్ అందించబడ్డాయని ఆమె తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, తమ భవిష్యత్తుకు చక్కటి దిశానిర్దేశం ఏర్పాటు చేసుకోవడానికి ఇటువంటి సమ్మర్ క్యాంప్స్ చాలా ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.

# ఘనంగా మేడే వేడుకలు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 138వ మే డే వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామర్లకోట పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ మరియు ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనను నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎ ఐటియుసి నాయకుడు పెదిరెడ్ల సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ ప్రదర్శన నీలమ్మ చెరువు వద్ద నుండి బయలుదేరి విఘ్నేశ్వర థియేటర్, మటం సెంటర్, స్టేషన్ సెంటర్ మీదగా బల్ల మార్కెట్ వద్దకు చేరుకుని అక్కడి నుండి పిఠాపురం రోడ్లో ఉన్నటువంటి మృతవీరుల స్థూపం వద్దకు చేరుకుంది మృతవీరులకు కార్మికులు జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు మడగల రమణ పెదరెట్ల అర్జున్ రావు సప్ప సూరిబాబు మున్సిపల్ వర్కర్ల నాయకులు రైల్వే గూడ్స్ షెడ్ కార్మికులు భారీగా పాల్గొన్నారు.

-సీఐటీయూ ఆధ్వర్యంలో 138 వ మేడే వేడుకలు

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ ) సామర్లకోట మండల కమిటీ ఆధ్వర్యంలో సామర్లకోట లో పలు చోట్ల మేడే పతకాలు ఆవిష్కరించి అనంతరం పట్టణం సీఐటీయూ ఆఫీస్ వద్ద పతాకం మండల అధ్యక్షులు బాలం శ్రీనివాస్, 29 వ వార్డులో ఉపాధ్యక్షులు కరణం ప్రసాదరావు, ఐ ఎం ఎల్ డిపో వద్ద అధ్యక్షులు బుర్రె ఆదినారాయణ,వాటర్ ట్యాంక్ వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ప్రకృతి ఈశ్వరరావు, భాస్కర్ నగర్ లో కోనా రాంబాబు,30 వ వార్డులో కరణం శ్రీనివాసరావు, వాటర్ ట్యాంక్ వద్ద కరణం గోవిందరాజు, లారీ స్టాండ్ రోడ్ కరణం సత్యనారాయణ, బల్ల మార్కెట్ సెంటర్ బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు పెనుపోతుల సత్తిబాబు,. పిఠాపురం రోడ్ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఐ ఎం ఎల్ డిపో నాయకులు వి అప్పలరాజు, అంగన్వాడీ నాయకులు నాగమణి, రాణి, ఫాతిమా, వరలక్ష్మి,బాలం లక్ష్మి,సీఐటీయూ నాయకులు విప్పర్తి కొండలరావు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను గెలిపించండి

- జబర్దస్త్ ఫేమ్ సుధీర్, గెటప్ శీను



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని జబర్దస్త్ ఫేమ్ సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను లు అన్నారు.బుధవారం పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాదగయను, శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో పవన్ కళ్యాణ్ మద్దతుగా ప్రచారం నిర్వహించామని, ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజలను స్పందన చూస్తుంటే పవన్ గెలుపు తథ్యమని అనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము మొదట నుంచి మెగాస్టార్, పవర్ స్టార్ అభిమానులం అని స్టార్స్ గా ప్రచారం నిర్వహించడం లేదని కేవలం పవన్ అభిమానులుగా మాత్రమే వచ్చి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.పవన్ ఎటువంటి పదవులు లేనప్పుడే ప్రజల కష్ట నష్టాల్లో తోడున్నారని అటువంటి వ్యక్తి పదవుల్లోకి ఉంటే ప్రజలకు మరింత మేలు చేకూరుతుంది అనే నమ్మకంతో తాము పవన్ కు మద్దతుగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్,సూరవరపు కృష్ణార్జున రావు, సునీత తదితరులు పాల్గొన్నారు.


# పూల వర్తకులకు అండగా ఉంటాం



- జాతీయ.. అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి
- పూలవర్తక సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి వేణు

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : కడియం మండలం కడియపులంకలో పూల వర్తక సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ హాజరయ్యారు. కడియపులంక పూల వర్తక సంఘం అధ్యక్షులు గంగుమళ్ల నాగేష్ ఆద్వర్యంలో పుల్లా సత్తిబాబు,పాఠంశెట్టి సత్తిరాజు,పల్లపు పి.ఆర్.కె,పల్ల వెంకన్న,ఈలి దోరబాబు, మద్దిరెడ్డి వెంకన్న,కామర్తి వీర్రాజు,అంబటి వీరన్న,పాఠంశెట్టి అచ్చేంద్ర,మద్దిరెడ్డి వెంకట్రావు పర్యవేక్షణలో ఈ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ పూల వర్తక సంఘం నాయకులను, సభ్యులను మరియు నర్సరీ రైతులను కలుసుకుని వారి సాదక బాధకాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ పూల వర్తకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కడియం నర్సరీలకు,పువ్వులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందన్నారు. కడియం నర్సరీలు మన రాష్ట్రానికి హరిత నిధని అన్నారు. ఉద్యాన నైపుణ్యానికి పర్యాయపదంగా ఈ ప్రాంతం పేరొందిందన్నారు. వైవిధ్యభరితమైన వృక్షజాలంతో, శక్తివంతమైన పువ్వుల నుంచి పచ్చని పండ్ల మొక్కల వరకూ కడియం నర్సరీ వృక్షశాస్త్ర ప్రపంచంలో ఒక మైలురాయన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తాను కూడా ఒక రైతు కుటుంబానికి చెందిన వాడినేనని, రైతుల బాధలు తనకూ తెలుసన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా తాను విజయం సాధించిన తరువాత నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సబ్సిడీలతో ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కడియపులంక పువ్వులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడి పువ్వులకు ప్రాధాన్యత కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇవన్నీ జరగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అందుకు అందరి సహకారంతో కోరుతున్నామన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో మాజీ డిప్యూటీ యేయర్ బాక్సు ప్రసాద్,తిరుమలశెట్టి శ్రీను,ఈలి గోపాలం,బీమిరెడ్డి నాగేంద్ర, దోంతంశెట్టి వీరభద్రయ్య,కొత్తపల్లి శివాజీ, ఆరేటి వెంకట్రావు,సింగంశెట్టి శ్రీను,ఆకుల వెంకన్న,తిరుమలశెట్టి వాసు,పంతం నానాజీ,ఉటూకూరి శైలజ,గట్టా కృష్ణ,మేడి త్రిమూర్తులు,మండెల బంగారయ్య తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మే డే



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం బోడస కుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో కామసాల మామిడి నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం దింపు కార్మికులు ఒలుపు కార్మికులు జండా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసుగంటి దుర్గారావు, సెక్రెటరీ అంబటి లక్ష్మణరావు, రొక్కాల నాగేశ్వరరావు, విప్పర్తి రామకృష్ణ, నాగవరపు ఈశ్వరరావు, పల్లి వెంకటరమణ, సాపే భూషణం తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం

- కార్మిక లోకానికి సిపిఐ నేత రామకృష్ణ పిలుపు
- మండుటెండలో భారీప్రదర్శనతో ఎర్రజెండాలతో ఎరుపెక్కిన రాజమహేంద్రవరం
- సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ రాజమండ్రి ఎంపీ గిడుగు రుద్రరాజు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికుల పోరాట రోజు మేడే స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇండియా కూటమిను బలపరచాలని ప్రతి ఒక్కరూ దేశాన్ని రక్షించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపునిచ్చారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాజమండ్రిలో సిపిఐ ,రాజమండ్రి జట్లు లేబర్ యూనియన్ ఏఐటీయూసీ సంయుక్తంగా వేలాదిమంది కార్మికులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. మండుటెండల్లో ఎర్రజెండాలతో రాజమహేంద్రవరం .ఎరుపెక్కింది ఎర్రజెండాల కాంతితో సూర్యుడు ఎరుపేక్కాడు. ముందుగా మేరకవీధి జట్లు లేబర్ యూనియన్ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన అప్సర థియేటర్ ఉల్లిపాయల మార్కెట్ సిపిఐ కార్యాలయం చేరుకుని అక్కడి నుండి తాడితోట సెల్టన్ సెంటర్ ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా వెంకటేశ్వర జనరల్ మార్కెట్‌కు చేరుకుంది. దారి పొడవునా మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి కార్మిక చట్టాలను కాపాడుకుంటాం మోడీకి గోరి కడతాం సిపిఐ జిందాబాద్ ఏఐటీయూసీ వర్ధిల్లాలి అంటూ కార్మికులు పెద్ద ఎత్తున దిక్కులు పిక్కిటిల్లెల నినాదాలు ఇచ్చారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు కొండ్రపు రాంబాబు అధ్యక్షత వహించారు.చంద్రబాబును భయపెట్టే పొత్తు పెట్టుకున్నారని ఆయన గుర్తు చేశారు. మంగళవారం విజయవాడలో ఎన్డీఏ కూటమి టిడిపి జనసేన బిజెపి ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని ఆ పార్టీ వారికే దాని మీద నమ్మకం లేదన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లెలుకి న్యాయం చేరిన వాడు చేయలేనివాడు రాష్ట్రాన్ని బాగు చేస్తాడా అని ప్రశ్నించారు పులివెందులలో ఎవరిని అడిగిన వైయస్ వివేకానంద రెడ్డిని ఎవరు చంపారో ప్రతి ఒక్కరూ చెప్తారని ఆయన అన్నారు ఐదు సంవత్సరాలపాటు సి.బి.ఐ విచారణ చేసిన నిందితులను పట్టుకోలేకపోయారని దీనిని బట్టి ఈ ప్రభుత్వాన్ని రాక్షస ప్రభుత్వం అనాలని రామకృష్ణ గుర్తు చేశారు ఈ ఐదు సంవత్సరాలు లలో ఒక్క రోడ్ వేసావా ఒక్క పరిశ్రమ కట్టావా అని జగన్ ను ప్రశ్నిసంసారు.కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రాష్ట్రానికి సుపరి పాలన వస్తుందని అన్నారు .ప్రత్యక హోదా , పోలవరం ప్రాజెక్ట్ పూర్తి , విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ , ఉచిత విద్య చేస్తామన్నారు .ప్రతి ఒక్క కార్మికుడు కాంగ్రెస్ గుర్తు హస్తం పై ఓటు వేయాలని అన్నారు.

## శ్రీ లలితా రైస్‌మిల్‌లో స్వీప్ కార్యక్రమం

- పాల్గొన్న మున్సిపల్ కమీషనర్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం పెద్దాపురం పరిధిలో గల శ్రీ లలితా యూనిట్ 2 రైస్ మిల్ నందు ఎంసిసి కన్వీనర్ మరియు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో నూరు శాతం పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కావున ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అలాగే ఓటు హక్కు యొక్క విలువను ఆమె ప్రజలకు వివరించారు. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి మన ఓటు చాలా విలువైనదని, ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆమె పిలుపునిచ్చారు. అలాగే స్వీప్ లక్ష్యం నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్ సిబ్బంది, మహిళా ఓటర్లు, హెచ్.ఆర్. పి.విజయ్‌కుమార్, మేనేజర్ కె.శ్రీనివాస్, బి.గంగాధర్, ఎస్.రాంబాబు, ఎస్.అనంతరావు, సేల్స్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణ, బిఎల్‌ఓలు, సిహెచ్.ఆం జనేయులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.